

బీహార్ ఫలితాలతో కాంగ్రెస్ ఖేల్ ఖతం

6

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607


# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 214 శనివారం15 నవంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -6 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# హస్తం హవా

24,729 ఓట్ల మెజారిటీ

ఉప పోరులో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలుపు

ప్రతిరౌండ్‌లోనూ ఆధిక్యం ప్రదర్శించిన కాంగ్రెస్

బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఓటమి

డిపాజిట్ కోల్పోయిన బీజేపీ నాలుగో స్థానంలో నోటా



2 లో

# బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే సునామీ




243 స్థానాలకు గాను 203 సీట్లను కైవసం చేసుకున్న కూటమి

గతంలో కంటే రెట్టింపు సీట్లు సాధించిన జేడీయూ

34 స్థానాలకే పరిమితమై మహాగఠబంధన్

ఘోరంగా దెబ్బతిన్న ఆర్‌జేడీ, కాంగ్రెస్ పార్టీ

మరోసారి బీహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్



**నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త):**
బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. ఓట్ల లెక్కింపు పూర్తి కాగా... మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను ఏకంగా 203 సీట్లను కైవసం చేసుకున్న ఎన్డీయే, డబుల్ సెంచరీ మైలురాయిని దాటింది. ఈ భారీ విజయంతో బీహార్‌లో మరోసారి డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. **మిగతాది 2లో...**




# విశాఖ సదస్సు బిగ్ హిట్

ఏపీకి రూ. 11.91 లక్షల కోట్ల పెట్టుబడులు!

విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతం

రాష్ట్రానికి రూ. 11.91 లక్షల కోట్ల పెట్టుబడులు

మొత్తం 400 ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రభుత్వం

13.32 లక్షల మందికి ఉపాధి అవకాశాలు

**నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త):**
ఇంధనం, ఐటీ, పరిశ్రమల రంగాల్లో కీలక ఎంఓయూలు విశాఖపట్నం వేదికగా జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు కూటమి ప్రభుత్వానికి భారీ విజయాన్ని అందించింది. ఈ సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తరలివచ్చాయి**మిగతాది 2లో...**

# మా బాధ్యత పెరిగింది

హరీశ్‌రావు అసూయ, కేటీఆర్ అహంకారం తగ్గించుకోవాలి

హైదరాబాద్‌ను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తాం

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇప్పటికైనా తీరు మార్చుకోవాలి

కేసీఆర్ ప్రత్యక్ష రాజకీయాల్లో లేరు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయంపై సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్**నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తర్వాత తమ బాధ్యత మరింత పెరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా అభివృద్ధి చేయాలని సంకల్పించామనీ, దానిలో భాగంగా మెట్రో విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్లు, మూసీ పునరుజ్జీవం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, గోదావరి జలాల తరలింపు లాంటి **మిగతాది 2లో...**

# బీహార్ ఫలితాలు నిజంగా ఆశ్చర్యపరిచాయి..

బీహార్ ఎన్నికలు మొదటి నుంచి న్యాయంగా జరగలేదన్న రాహుల్ గాంధీ

రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాడుతున్నామన్న కాంగ్రెస్ నేత

బీహార్‌లో 61 స్థానాల్లో పోటీ చేసి 6 స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్



బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. బీహార్‌లో ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. బీహార్ ఎన్నికలు మొదటి నుంచి న్యాయంగా జరగలేదని ఆయన ఆరోపించారు. ఈ కారణంగానే తమ పార్టీ ఓటమి పాలైందని తెలిపారు. **మిగతాది 2లో...**


# ఎగ్జిట్ పోల్స్‌కు అందని ఫలితాలు భారీ మెజార్టీని గుర్తించని సర్వేలు

పాట్నా,**నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త):** బిహార్ ఎన్నికల ఫలితాలను అంచనా వేయడంలో ఎగ్జిట్‌పోల్స్ నిర్వహించిన సర్వే సంస్థలు సఫలమయ్యాయా అంటే ఔననే చెప్పవచ్చు. కానీ వారు ఊహించని విధంగా ఎన్‌డిఎ విజయం నమోదయ్యింది. ఇది పోల్ సర్వేకు అందనంతగా ఉంది. అన్ని సంస్థలూ బిహార్‌లో ఎన్డీయే కూటమి విజయాన్ని అంచనా వేసినప్పటికీ.. 200 సీట్లు దాటుతాయని ఏ సర్వే సంస్థా అంచనా వేయకపోవడం గమనార్హం**మిగతాది 2లో...**




# "కర్మ హిట్స్ బ్యాక్"...

జూబ్లీహిల్స్ ఫలితాల నేపథ్యంలో కవిత ఆసక్తికర ట్వీట్



హైదరాబాద్,**నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త):**
జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. "కర్మ హిట్స్ బ్యాక్" అంటూ ఆమె 'ఎక్స్' వేదికగా చేసిన ఈ ట్వీట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది**మిగతాది 2లో...**

# మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

ఈనెల 16 నుంచే ప్రత్యేక సర్వీసులు



హనుమకొండ **నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిచెందిన మేడారం జాతరకు భక్తులందరూ సమ్మక్క-సారలమ్మ దేవతలను దర్శించుకుని మొక్కులను సమర్పించుకునేందుకు ఆర్టీసీ వరంగల్ రీజియన్ నుంచి స్పెషల్ బస్సులను నడిపిస్తున్నట్లు రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు. **మిగతాది 2లో...**

# గెలుపోటములు సహజం

జూబ్లీహిల్స్ ఓటమిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

ఓటమితో కుంగిపోయే పరిస్థితి లేదు

ప్రతిపక్షపార్టీగా కొట్‌ఆడుతూనే ఉంటాం

హైదరాబాద్,**నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త):**
రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, జూబ్లీహిల్స్ ఓటమితో కుంగిపోయేదిఇ లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై సుమారు 25వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ సందర్భంగా కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. ఈ ఉప ఎన్నిక పార్టీకి కొత్త ఉత్సాహాన్ని, బలాన్ని ఇచ్చిందని రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం బిఆర్ఎస్ మాత్రమేనని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. **మిగతాది 2లో...**



# హస్తం హవా

హైదరాబాద్,**నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త):**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారు. మొదటి రౌండ్ నుంచి ఆధిక్యాన్ని ప్రదర్శించి విజయాన్ని సొంతం చేసుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యం కొనసాగింది. కాగా, ఈ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. శుక్రవారం యూసుఫ్‌గూడ లోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి నవీన్ యాదవ్ ఆధిక్యంలో కొనసాగారు. మొత్తం 10 రౌండ్ల లెక్కింపు ముగిసేసరికి ఆయనకు 98,988 ఓట్లు రాగా, మాగంటి సునీతకు 74,259 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డికి 17,061 ఓట్లు వచ్చాయి.

**ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యం**

ఓట్ల లెక్కింపులో తొలి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తన ఆధిక్యాన్ని నిలబెట్టుకున్నారు. మొదటి రౌండ్‌లో కాంగ్రెస్‌కు 8,911 ఓట్లు, బీఆర్ఎస్‌కు 8,864 ఓట్లు లభించడంతో.. 47 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో కాంగ్రెస్ తన ప్రస్థానాన్ని ప్రారంభించింది. రెండో రౌండ్‌లో కాంగ్రెస్ 9,691 ఓట్లు సాధించగా, బీఆర్ఎస్ 8,609 ఓట్లు పొందింది. ఐదో రౌండ్ ముగిసేసరికి కాంగ్రెస్ ఆధిక్యం 12,859 ఓట్లకు చేరింది. ఆరో రౌండ్ నుంచి తొమ్మిదో రౌండ్ ముగిసే సమయానికి కాంగ్రెస్ ఆధిక్యం 23,921 ఓట్లకు పెరిగింది. మధ్యలో కొన్ని రౌండ్లలో బీఆర్ఎస్ పుంజుకున్న ప్పటికీ కాంగ్రెస్ తన ఆధిక్యాన్ని నిలబెట్టుకుంటూ విజయం దిశగా సాగింది. కౌంటింగ్ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ప్రారంభం కాగా, అందులోనూ కాంగ్రెస్‌కే ఎక్కువ ఓట్లు లభించాయి. మొత్తం 101 పోస్టల్ ఓట్లు పోలవ్వగా, 96 చెల్లిన ఓట్లలో కాంగ్రెస్‌కు 43, బీఆర్ఎస్‌కు 25, బీజేపీకి 20 ఓట్లు వచ్చాయి.

**బీఆర్ఎస్ గట్టి పోటీ.. బీజేపీకి నిరాశ**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో ఖాళీ అయిన జూబ్లీహిల్స్ స్థానాన్ని దక్కించుకునేందుకు ఆ పార్టీ తీవ్రంగానే శ్రమించింది. జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని గట్టి ప్రయత్నమే చేసింది. ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు. ప్రతి రౌండూ ముగిసేసరికి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత వెనుకంజలోనే ఉన్నారు. సానుభూతి ఏమాత్రం పని చేయలేదు. ఈ ఎన్నికలో ప్రభావం చూపుతామని భావించిన బీజేపీకి తీవ్ర నిరాశే ఎదురైంది. కేంద్ర మంత్రులు తిరిగినా ఓటర్లు బీజేపీ వైపు మొగ్గు చూపలేదు. ఆ పార్టీ అభ్యర్థి డిపాజిట్ కోల్పోయారు. ఈ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి.

**నోటాకు 1863 ఓట్లు**

ఈ ఎన్నికలో ప్రధాన పార్టీలతో పాటు పలు చిన్న పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. మొత్తం 58 మంది అభ్యర్థులు బరిలో ఉండటం గమనార్హం. అయితే, ఏ అభ్యర్థికీ ఓటు వేయని వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉంది. నోటాకు 1,863 ఓట్లు రావడం, ప్రధాన పార్టీల తర్వాత నాలుగో స్థానంలో నిలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇతర అభ్యర్థులకు వెయ్యి కంటే తక్కువ ఓట్లు వచ్చినట్టు ఎన్నికల కమిషన్ వెల్లండించిన గణాంకాల ప్రకారం తెలుస్తోంది. మొత్తానికి ఈ ఉపఎన్నిక ఫలితం రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చినట్టయింది. సిట్టింగ్ స్థానాన్ని కోల్పోవడం బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# మా బాధ్యత పెరిగింది

(మొదటి పేజి తరువాయి)
ఈ గెలుపుతో తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఎన్నికల్లో నెగ్గితే ఉప్పొంగడం, ఓడితే కుంగిపోవడం కాంగ్రెస్‌కు తెలియదనీ, ప్రతిపక్షంలో ఉంటే ప్రజా సమస్యలపై పోరాడటం, అధికారంలో ఉంటే సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ పార్టీకి తెలుసనీ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు విలక్షణ తీర్పు ఇచ్చారనీ, పోలైన ఓట్లలో 51 శాతం కాంగ్రెస్‌కు, 38 శాతం బీఆర్ఎస్‌కు, 8 శాతం బీజేపీకి ఓటు వేశారని విశ్లేషించారు. తమ ప్రభుత్వ రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా గమనించి ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని సంతృప్తి వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలతో ప్రభుత్వంపై బీఆర్ఎస్ విషం చిమ్మిందనీ, అభివృద్ధిలో ప్రధాన ప్రతిపక్షం సహకరించకపోగా, ప్రతీ సందర్భంలోనూ అవహేళన చేసే ప్రయత్నం చేసిందని విమర్శించారు.
హైడ్రా, మూసీ విషయంలో ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకునే ప్రయత్నం చేశారని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోకుండా సహాయ నిరాకరణ చేస్తున్నారనీ, ఆయన వల్లే రాష్ట్ర అభివృద్ధికి విఘాతం ఏర్పడుతున్నదని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తానే అభ్యర్థిగా మారి పనిచేస్తే 17 వేల ఓట్లు వచ్చాయనీ, సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలోనే జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఉందన్న విషయాన్ని గమనించాలని సూచించారు. ఈ ఫలితాల తర్వాత అయినా కేంద్రమంత్రి తన వ్యవహారశైలి మార్చుకోవాలని హితవు పలికారు. జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితం భూకంపం వచ్చే ముందు వచ్చే అలర్ట్ లాంటిదనీ, గమనించకుంటే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని విమర్శించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అభివృద్ధికి సహకరించాలనీ, ఆయన్ని రాష్ట్ర సచివాలయానికి సాదరంగా ఆహ్వానిస్తున్నానని చెప్పారు. కేంద్రం వద్ద పెండింగ్ అనుమతులు, నిధులపై చర్చిద్దామనీ, దీనికి సంబంధించి సమీక్ష నిర్వహించి, నివేదిక రూపంలో రాష్ట్ర ఎంపీలకు ఇవ్వాలని ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆయన సూచించారు.
అసూయ, అహంకారం తగ్గించుకోండి
జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాల తర్వాతైనా బీఆర్ఎస్ నాయకులు టీ హరీశ్‌రావు అసూయను, ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు అహంకారాన్ని తగ్గించుకోవాలని సలహా ఇచ్చారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదనీ, ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చి కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్ల శాతంతో పోల్చితే, బీఆర్ఎస్, బీజేపీ రెండింటికీ కలిపినా అన్ని ఓట్లు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలు వారి అసూయ, అహంకారాన్ని గమనిస్తున్నారనీ, సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేండ్లు ఉందనీ, వచ్చే రెండేండ్లు అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయాలనీ, సమస్యలు ఉంటే ప్రశ్నించి, ధర్నాలు చేయాలని సూచించారు. 'మీ సోషల్ మీడియాలో మీరు చెప్పిందే రాస్తారు. అదే నిజమని మీరే భ్రమల్లోకి వెళితే ఎలా?' అని ప్రశ్నించారు.వ్యాపార దృక్పథంతో కొన్ని మీడియా సంస్థలు తప్పుడు సమాచారం వ్యాప్తిచేస్తున్నాయనీ, కాంగ్రెస్‌కు స్పష్టమైన ఆధిక్యం కనిపిస్తున్నా కొన్ని ఛానళ్లు బీఆర్ఎస్ హవా మొదలైందని వార్తలు వేశాయని వ్యంగ్యంగా అన్నారు. మీడియా చానల్స్ దయచేసి విశ్వసనీయతను కోల్పోవద్దనీ, తమపై ఏదైనా వ్యతిరేకత ఉంటే మరోరకంగా చూపించాలని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ ఓటు బ్యాంకు పెరుగుతూ వస్తోందని తెలిపారు. 2023 ఎన్నికల్లో 39.5 శాతం ఓట్లు కాంగ్రెస్‌కు వచ్చాయనీ, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 41 శాతం ఓట్లు రాగా, ఇప్పుడు 51 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చారని విశ్లేషించారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యక్ష రాజకీయాల్లో లేరనీ, ఆయన ఆరోగ్యం కూడా సరిగా ఉన్నట్టు లేదన్నారు. ఆయనపై తనకు సానుభూతి మాత్రమే ఉందనీ, ఆయన గురించి ఏం మాట్లాడబోనని విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా సీఎం చెప్పారు.

# ఎన్డీయే సునామీ

(మొదటి పేజి తరువాయి)
ఈ ఎన్నికల్లో బీజేపీ 89 స్థానాల్లో గెలుపొందగా, ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ (యునైటెడ్) 85 సీట్లతో అద్భుతమైన పునరాగమనం చేసింది. 2020 ఎన్నికల్లో కేవలం 43 సీట్లు మాత్రమే గెలిచిన జేడీయూ, ఈసారి రెట్టింపు స్థానాలు దక్కించుకోవడం విశేషం. కూటమిలోని ఇతర పక్షాలైన ఎల్‌జేపీ (ఆర్‌వీ) 19, హెచ్ఏఎం 5, ఆర్ఎల్ఎం 4 స్థానాల్లో విజయం సాధించాయి. ఉపముఖ్యమంత్రులు సామ్రాట్ చౌధరీ, విజయ్ కుమార్ సిన్హా సహా గాయని మైథిలీ ఠాకూర్, శ్రేయసి సింగ్ వంటి ప్రముఖులు గెలుపొందారు.
మరోవైపు, ప్రతిపక్ష మహాగఠబంధన్ ఈ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసింది. 2020లో 110 సీట్లు గెలుచుకున్న ఈ కూటమి, ఈసారి కేవలం 34 స్థానాలకే పరిమితమైంది. తేజస్వి యాదవ్ నేతృత్వంలోని ఆర్‌జేడీ 75 సీట్ల నుంచి 25 స్థానాలకు పడిపోగా, కాంగ్రెస్ పార్టీ 19 నుంచి 6 సీట్లకు దిగజారింది. ఇది కాంగ్రెస్ చరిత్రలోనే రెండో అత్యంత పేలవమైన ప్రదర్శన. వామపక్షాలు 3 సీట్లకే సరిపెట్టుకున్నాయి. ఈ ఫలితాలతో బీహార్ రాజకీయాల్లో ఎన్డీఏ తన పట్టును మరింత బిగించినట్లయింది. ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్, ఎన్డీఏ కూటమి పాలన కొనసాగడం ఖాయమైంది.

## మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

(మొదటి పేజి తరువాయి)
జనవరి 25 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ మేడారం జాతర సందర్భంగా వరంగల్ రీజియన్ భక్తుల సౌకర్యార్థం హనుమకొండ నుంచి మేడారంకు ప్రత్యేక బస్సులు ఈనెల 16ఆదివారం నుంచి నడపడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి భక్తుల రద్దీకనుగుణంగా మేడారంకు బస్సులు నడపబడుతుందని, మేడారం ప్రత్యేక బస్సుల ఆపరేషన్ నిర్వహణకు హనుమకొండ బస్టేషన్‌లో ఆర్టీసీ అధికారులు 24 గంటలు ప్రయాణికుల సేవలకు అందుబాటులో ఉంటారని, అన్ని ఎక్స్?ప్రెస్, పల్లెవెలుగు బస్సులలో మహిళలకు, ఆడపిల్లలకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందన్నారు. ఉచిత ప్రయాణానికి అనుమతించబడుతుందని కావున మేడారం జాతరకు వెళ్లే భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని సురక్షితంగా వారి మొక్కలను తీర్చుకోగలరని కోరారు.

## బీహార్ ఫలితాలు నిజంగా ఆశ్చర్యపరిచాయి..

(మొదటి పేజి తరువాయి)
రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు తాము పోరాడుతున్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ ఫలితాలను సమీక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి జరుగుతున్న పోరాటమని ఆయన వ్యాఖ్యానించారు. మహాఘట్‌బంధన్‌పై విశ్వాసం ఉంచి ఓటు వేసిన ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-జేడీయూ కూటమి 200కు పైగా స్థానాలు గెలుచుకోగా, ఆర్జేడీ-కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ 34 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీ 61 స్థానాల్లో పోటీ చేసి 6 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. బీహార్‌లో కాంగ్రెస్ పార్టీకి ఇది రెండో అత్యంత దారుణ ఓటమి. 2010లో కాంగ్రెస్ పార్టీ 4 స్థానాలు మాత్రమే గెలుచుకుంది.

## "కర్మ హిట్స్ బ్యాక్"...

### జూబ్లీహిల్స్ ఫలితాల నేపథ్యంలో కవిత

(మొదటి పేజి తరువాయి)
. ఎవరి పేరును గానీ, ఏ పార్టీ పేరును గానీ, ఏ అంశాన్ని గానీ ప్రస్తావించకుండా ఆమె కేవలం మూడు పదాల్లో ట్వీట్ చేయడం గమనార్హం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడిన తరుణంలో ఆమె ఈ ట్వీట్ చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ సుమారు 24 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. బీఆర్ఎస్ ఓటమి నేపథ్యంలోనే కవిత ఈ ట్వీట్ చేశారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు



# గెలుపోటములు సహజం

(మొదటి పేజి తరువాయి)
ఇకపైనా ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.. మరింత బలంగా పనిచేద్దాం. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే వరకూ శ్రమిద్దాం' అని అన్నారు వ్యక్తిగత సమస్యలు ఉన్నా, పార్టీ నాయకులు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో విజయం కోసం నిర్విరామంగా పనిచేశారు. వారికి పేరు పేరునా ధన్యవాదాలు. ప్రతి బూత్‌లో స్థానిక నాయకత్వం బాగా పనిచేసింది. మాగంటి సునీతకు రాజకీయ అనుభవం లేకపోయినా ఆమె ఎంతో కష్టపడ్డారు. ఒక రకంగా పోరాటమే చేశారు. గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ అద్భుతమైన పాత్ర పోషిస్తోంది. ప్రజా సమస్యలు కేంద్రంగా కొట్లాడుతున్నాం. ఈ ఎన్నికల్లో మాకు ఓటు వేసిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు తెలిపారు. 2014 నుంచి 23 మధ్య మధ్య ఏడు ఉప ఎన్నికలు జరిగాయి. అప్పటి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఒక్క ఉప ఎన్నికలోనూ గెలవలేదు. మేము ఐదు గెలిచాం. రెండింటిలో ఓడిపోయాం. జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తే కూడా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఒకట్రెండు కార్పొరేట్ సీట్లు మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికల్లో ప్రజల తరఫున వాదనను బలంగా వినిపించగలిగాం. ప్రజా సమస్యలు, ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం. కుల, మత రాజకీయాలు, అసభ్య పదజాలం ఉపయోగించలేదు. చాలా హుందాగా పోరాటం చేశాం. ప్రజలకు అవసరమైన పాయింట్లు మాత్రమే చర్చకు పెట్టాం. పదేళ్లు ప్రభుత్వం నడిపిన ఒక జవాబుదారీ పార్టీగా జూబ్లీహిల్స్‌కు ఏం చేశారంటే. రూ.5వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశాం అని వివరించారు. జాతీయ స్థాయిలో చూస్తే బిహార్‌లో కాంగ్రెస్ ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఈ ఎన్నిక భారత రాష్ట్ర సమితికి చిన్న సెట్ బ్యాక్ మాత్రమే. ఫలితాలను సమీక్షించుకుంటాం. ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు. ఓటమికి సాకులు వెతకడం లేదు. చర్చ జరగాలని కోరుకుంటున్నాం. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయమై బెంగాల్‌లో హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలో కూడా పది చోట్ల ఉపఎన్నికలు రావాల్సిందే. ఒక్క ఉప ఎన్నికకే కాంగ్రెస్ ఇన్ని ఆపసోపాలు పడింది. పది చోట్ల ఉపఎన్నికలు జరిగితే సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలను తీసుకొస్తారేమో అని కేటీఆర్ అన్నారు.

# విశాఖ సదస్సు బిగ్ హిట్

(మొదటి పేజి తరువాయి)
. మొత్తం 400 అవగాహన ఒప్పందాల (ఎంఓయూ) ద్వారా సుమారు రూ. 11,91,972 కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం ఆకర్షించింది. ఈ ఒప్పందాల ద్వారా రాష్ట్రంలో 13,32,445 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ప్రభుత్వం ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన రావడంతో జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి.సదస్సు ప్రారంభమైన తొలిరోజే రూ. 8.26 లక్షల కోట్ల పెట్టుబడులతో ఒప్పందాలు కుదిరాయి. వీటి ద్వారా 12.05 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. ఇక రెండో రోజు ముఖ్యమంత్రి సమక్షంలో 41 ఎంఓయూల ద్వారా రూ. 3.50 లక్షల కోట్లు, ఇతర మంత్రుల సమక్షంలో 324 ఒప్పందాల ద్వారా రూ. 8.41 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు జరిగాయి. ఇంధనం, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు-వాణిజ్యం, ఏపీ సీఆర్డీఏ, మున్సిపల్ శాఖల పరిధిలో ఈ కీలక ఒప్పందాలు కుదిరాయి. ఈ సదస్సు విజయవంతం కావడం రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి దోహదపడుతుందని నిపుణులు భావిస్తున్నారు.విశాఖ భాగస్వామ్య సదస్సు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 400 ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ మేరకు జరిగిన ఒప్పందాల ద్వారా రూ. 11,91,972 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. 13,32,445 ఉద్యోగాలపై హామీ పొందింది. ఇవీ గత రెండు రోజులుగా వివిధ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఎంఓయూల విలువ. మొత్తంగా 7 రంగాల్లో భారీగా పెట్టుబడులు వచ్చాయి. ఏపీసీఆర్డీఏ, ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఐ అండ్ ఐ, పరిశ్రమలు - వాణిజ్యం, ఐటీ, మున్సిపల్ శాఖల్లో ప్రభుత్వం వివిధ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. దీంతో విశాఖ సమ్మిట్ మొదటి రోజునే బిగ్ హిట్ అయింది. ప్రభుత్వ అంచనాలకు మించి పరిశ్రమలు స్పందించాయి. మొత్తంగా 410 ఎంఓయూల ద్వారా రూ. 10 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసుకుంది. అయితే ఆ అంచనాలకు మించి పారిశ్రామిక వేత్తల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.
భాగస్వామ్య సదస్సుకు ముందు రోజే భారీ ఎత్తున పెట్టుబడులు రాగా సదస్సు రెండో రోజున అంతకు మించిన స్పందన కన్పించింది. సదస్సు తొలి రోజైన శుక్రవారం నాడు 365 ఎంఓయూలు కుదుర్చుకోగా... వీటి ద్వారా రూ. 8,26,668 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. అలాగే ఈ ఎంఓయూల ద్వారా 12,05,175 మందికి ఉద్యోగాలు ఇచ్చేలా వివిధ పరిశ్రమల నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. ఇదంతా ఒక్క రోజులోనే జరిగింది.

**ముఖ్యమంత్రి సమక్షంలో...**

భాగస్వామ్య సదస్సు సందర్భంగా గత రెండు రోజుల్లో సీఎం సమక్షంలో కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా రూ. 7,15,490 కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, 5,42,761 మంది ఉద్యోగాలకు హామీ పొందింది రాష్ట్ర ప్రభుత్వం. భాగస్వామ్య సదస్సు తొలి రోజున వివిధ రంగాలకు చెందిన కంపెనీలతో ముఖ్యమంత్రి వరుస భేటీలు నిర్వహించారు. గురువారం వరుసగా 15 భేటీలు నిర్వహిస్తే.. శక్రవారం కూడా దాదాపు అదే స్థాయిలో ముఖ్యమంత్రి వరుస సమావేశాల్లో పాల్గొన్నారు. శుక్రవారం సీఎం సమక్షంలో ఎంఓయూలు చేసుకున్న సంస్థల్లో ఏఎం గ్రీన్ మెటల్స్ అండ్ మెటీరియల్స్, ఎకోరెన్ ఎనర్జీ, జాక్సన్ గ్రీన్, జీఎంఆర్ ఎనర్జీ, ఎస్సార్ రెన్యువబుల్స్, వారీ గ్రూప్, సీసన్ గ్లోబల్ ట్రేడింగ్, ఎస్ఏఈఎల్, జేఎం బాక్సీ, శ్రీ సిమెంట్, రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్, హిందుస్థాన్ షిప్‌యార్డ్, టాటా పవర్, పతంజలి ఫుడ్, ఇండస్ కాఫీ, కెల్లాగ్ ఇండియా తదితర సంస్థలు ఉన్నాయి.

# ఎగ్జిట్ పోల్స్‌కు అందని ఫలితాలు

. (మొదటి పేజి తరువాయి)
బిహార్‌లో 243 స్థానాలకు రెండు దఫాల్లో జరిగిన ఎన్నికల్లో ఈసారి ఎన్డీయేదే విజయం అని దాదాపు అన్ని సర్వే సంస్థలూ తేల్చిచెప్పాయి. అన్ని సర్వేలను పరిగణనలోకి తీసుకుంటే ఎన్డీయేకు కనిష్ఠంగా 130 స్థానాలు గరిష్ఠంగా 167 స్థానాలు వస్తాయని పేర్కొన్నాయి. మహాగఠ్‌బంధన్‌కు కనిష్ఠంగా 70 స్థానాలు, గరిష్ఠంగా 108 స్థానాలు వస్తాయని చెప్పాయి. కానీ, వాస్తవ ఫలితం అందుకు భిన్నంగా వచ్చింది. ఎన్డీయే ఏకంగా 200 స్థానాలు దాటగా.. ఎంజీబీ కేవలం 35 స్థానాల్లోపే పరిమితమైంది. దేశంలో ఏమూల ఎన్నికలు జరిగినా సర్వే సంస్థలు తమ అంచనాలను వెలువరించడం సర్వసాధారణం. చాలాసార్లు వాస్తవ ఫలితాలను అవి ప్రతిఫలిస్తుంటాయి. బిహార్ ఓటర్ల నాడి పట్టుకోవడంలో మాత్రం సర్వే సంస్థలు గతంలోనూ దెబ్బతిన్నాయి. 2015 అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ-ఆర్జేడీ-కారగ్రెస్ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్‌కు, ఎన్డీయే మధ్య గట్టి పోటీ ఉంటుందని సర్వే సంస్థలు అంచనా వేశాయి. అందుకు భిన్నంగా 178 స్థానాల్లో మహాగఠ్‌బంధన్ ఘన విజయం సాధించింది. 2020లో ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ విజయాన్ని అన్ని సంస్థలూ అంచనా వేయగా.. జేడీయూ-భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి 125 స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని నెలకొల్పింది. తాజాగా మరోసారి ఎగ్జిట్ పోల్స్ 'ఎగ్జాక్ట్ రిజల్ట్స్'ను అంచనాలను అందుకోవడంలో విఫలమయ్యాయి.

# గంజాయి సేవిస్తున్న నలుగురిపై కేసు

## 750 గ్రాముల ఎండు గంజాయి పట్టివేత




**భీమదేవరపల్లి/నవంబర్14 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 750 గ్రాముల ఎండు గంజాయి పట్టుబడగా ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, వంగర ఎస్ఐ జి.దివ్య మీడియా సమావేశం నిర్వహించారు. సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం వంగర గ్రామ శివారులో గంజాయితో సంచరిస్తున్నారనే పక్కా సమాచారంతో పెట్రోలింగ్ చేపట్టారు. పోలీసులను చూసి పారిపోతున్న నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు. వారిని పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద 750 గ్రాముల ఎండు గంజాయి దొరికింది. దొరికిన గంజాయి భద్రాచలం వద్ద గుర్తు తెలియని వ్యక్తుల వద్ద కొనుగోలు చేసినట్లు విచారణలో చెప్పారు. గంజాయి సేవించేందుకు ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. పట్టుబడ్డ వారిలో హుజురాబాద్ మండలం జూపాక గ్రామానికి చెందిన ఇల్లందుల నిఖిల్, హుజూరాబాద్ పట్టణానికి చెందిన కలిపాక శ్రీనివాస్, పచిమట్ల సాయినాథ్, పెద్ద పాపయ్య పల్లి గ్రామవాసి బండ అజయ్ ఉన్నారు. వారి వద్ద దొరికిన 750 గ్రాముల ఎండు గంజాయి, 4 సెల్ ఫోన్లు, 2 బైక్ లను సీజ్ చేసారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు సందర్భంగా సంబరాలు

## . ఎమ్మెల్యే కు స్వీట్ తినిపించిన కొలిపాక సతీష్



**స్టేషన్ ఘన్ పూర్/నవంబర్ 14 ( జర్నలిస్ట్ వార్త ) :** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్‌లో జరిగిన ఉప ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఈ విజయం నేపథ్యంలో స్టేషన్ఘన్పూర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంతో బాణాసంచ కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్, ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి స్వీట్ తినిపిస్తూ ఆనందా న్ని పంచుకున్నారు. జూబ్లీహిల్స్‌లో సాధించిన ఈ విజయంతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్ని కల్లో కూడా కాంగ్రెస్ పార్టీదే విజయం అన్నారు. ఈ కార్యాక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**స్టేషన్ ఘన్ పూర్/నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త) :** స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పైన ఎస్ కన్వెన్షన్ హాల్ నందు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం చిల్పూర్ దేవస్థాన చైర్మన్ శ్రీధర్ రావు తో కలిసి చిల్పూర్ మండ లంలోని వివిధ గ్రామాల కు చెందిన 29 మంది సీఎం ఆర్ఎఫ్ లబ్ధిదారులకు 10,72,500 రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పేద వర్గాల ప్రజలు అనారోగ్య కారణాల వల్ల వివిధ ప్రైవేట్ ఆస్ప త్రిలో చికిత్స చేసుకున్నా ప్రజలకు ముఖ్యమంత్రి సహా యనిధినుండి మండలం లోని వివిధ గ్రామాలకు చెంది న లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిం ది.వరంగల్, హన్మకొండ, హైదరాబాద్ లో ఎక్కడైనా ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్సతీసుకుని వాటికిసంబంధించిన బిల్లులతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికి ఎంతోకొంత ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.ఈ సమావే శంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ పొట్ల పెల్లి శ్రీధర్ రావు, నాయకులు బాలరాజు, గడ్డమీద సురేష్,చిర్ర నాగరాజు, పోలేపల్లి రంజిత్ రెడ్డి, భూక్య రమేష్ నాయక్, మల్లారెడ్డి, తాళ్ల పల్లి సమ్మయ్య,బానోతు రూప్లా నాయక్,ఉమ్లా నాయ క్, రంగు రమేష్, పేరాల సుధాకర్, రత్నాకర్ రెడ్డి,పార్టీ ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు హాజరయ్యారు.

# భీమదేవరపల్లి మండలంలో ఘనంగా 'బాలల దినోత్సవం'

## ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు





**భీమదేవరపల్లి/నవంబర్14 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో 'బాలల దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. ముల్కనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా తరగతి గదిలో పాఠాలు బోధించారు.

**ముల్కనూర్ ఎస్ఆర్కె పాఠశాలలో...**

ఎస్ఆర్కె పాఠశాలలో చిన్నారుల సందడి, విద్యార్థుల ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. నృత్యాలు, పాటలు, నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రశంసలు కురిపించారు.

**న్యూ మాడల్ పాఠశాలలో..**

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిన్నారులచే స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు వి.వసంతరావు, ఉపాధ్యాయులు దాసరి రవీందర్, ఆర్ సునంద, జి.శ్రీనివాస్ నాయక్, రామంచ బిక్షపతి, ఎండీ తారిఖ్ ఖాన్, ఆర్ సదానందం, పీడీ శ్యామ్ సుందర్, జూనియర్ అసిస్టెంట్ సునీతాదేవి, ఓఎస్ విజయలక్ష్మి, ఎస్సార్కె కరస్పాండెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, న్యూ మాడల్ పాఠశాల ప్రిన్సిపాల్ దస్తరి ఉమా మహేశ్వర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట

### స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### పేదప్రజల ఆరోగ్యానికి ఆర్థికభరోసా సిఎంఆర్ఎఫ్

### కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలిచ్చిన తీర్పే నిదర్శనం

### స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి



**స్టేషన్ ఘన్ పూర్/నవంబర్ 14 ( జర్నలిస్ట్ వార్త ) :** ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంద ని, బికారి నుండి బిలినియర్స్ వరకు ఉన్న మినీ ఇండి యా లాంటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలుఇచ్చిన తీర్పుకాంగ్రెస్ ప్రభుత్వపనితీరుకు నిదర్శనమని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులపంపిణి కార్యక్రమా నికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై 198 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారుల కు 1కోటి 05లక్షల 37వేల 250రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. ముందుగా భారత దేశ తొలి ప్రధాని, భారత రత్న పండిత్ జవహర్ లాల్ నెహ్రు జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారు లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లా డుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో ఎన్ని రకాల దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ విజయాన్ని అడ్డుకోలేక పోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అందరి అంచనా లను తలకిందులు చేస్తూ సుమారు 25 వేల ఓట్ల భారీ మెజారిటీతో విజయంసాధించారాని తెలిపారు.హైదరా బాద్ లో జరిగిన రెండు ఉపఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని వెల్లడించారు. డిసెంబర్ లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, లేకపోతే కేంద్ర ప్రభుత్వంనుండి వచ్చే నిధులు రద్దు అయ్యే అవకాశం ఉందని అన్నారు.డిసెంబర్ లో గా స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నందున స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి తీసుకువచ్చిన 1400కోట్ల అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లాల ని సూచించారు. గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే మొదలుకొని ముఖ్యమంత్రి వరకు రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం



కల్వకుంట్ల కుటుంబంలో వాటాల కోసమే కవిత పార్టీ నుండి బయటకు వచ్చిందని అన్నారు. ఇది నేను అంటుంది కాదని కవిత చేసిన ఆరోపణలే చెప్తున్నాని తెలిపారు.కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలుచేయడం కాదని, కవిత చేస్తున్న ఆరోపణలకు హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్ లు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయసంస్థ చైర్మన్ మారు జోడు రాంబాబు,మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య రెడ్డి,చిల్పూర్ ఆలయకమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఇతర ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ ముఖ్యనాయకులు, నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారు లు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాల యందు చిల్డ్రన్స్ డే వేడుకలు సందడిగా

**కాజీపేట /నవంబర్ 14 (జర్నలిస్ట్ వార్త):** భారత దేశ తొలి ప్రధానమంత్రి, ఆధునిక భారత నిర్మాణ శిల్పి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జరుపుకునే చిల్డ్రన్స్ డేను కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. చైర్మన్ వట్నాల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన ఈ వేడుకల్లో ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు అర్పించి వారి సేవలను విద్యార్థులకు గుర్తుచేశారు. తదనంతరం విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని డ్రాయింగ్, వ్యాసరచన పోటీలను నిర్వహించగా, విజేతలకు బహుమతులను ప్రిన్సిపల్ నుజాహత్ సుల్తానా అందజేశారు. పిల్లలు నృత్యాలు, ప్రసంగాలతో వేదికను రసరమ్యంగా




మార్చారు. విద్యార్థి జీవితంలో తల్లిదండ్రుల విలువను తెలియజేయడానికి ప్రత్యేకంగా పాదపూజ కార్యక్రమంను నిర్వహించారు. విద్యతో పాటు విలువల బోధనకు ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న పాఠశాల యాజమాన్యాన్ని



తల్లిదండ్రులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయ్, ఇన్‌ఛార్జ్‌లు ఫర్జానా, శ్రావణి, నవత, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మండలంలో జూబ్లీహిల్స్ విజయోత్సవ సంబరాలు

## -బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు.

**రాయపర్తి/నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త):** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలవడం ద్వారా కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న నమ్మకం మరో సారి రుజువైందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అఖండ మెజారిటీతో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణంలో స్విట్లు పంచుతూ,బాణాసంచా పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పదేళ్ళ పాలనా అహంకారానికి రె%శీ%డేళ్ళ కాంగ్రెస్ అభివృద్ధికీ జరిగిన



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నవీన్ యాదవ్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.సిఎం రేవంతన్న రెండేళ్ల పరిపాలనకు ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదం ఈ విజయం అని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శం అని,ప్రజా సంక్షేమానికే జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టారని అన్నారు.ఎన్నిక ఏదైనా విజయం కాంగ్రెస్ పార్టీదే అని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశా పెట్టిన పథకాలను ప్రజలకు వివరించి స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా పార్టీ శ్రేణులు అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,వర్ధణపేట ఏ ఎం సీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొమ్మర కళ్యాణ్, మార్కెట్ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి ఆఫ్రోజ్,మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి,ఏసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ముద్రవోయిన వెంకన్న, కందికట్ల రాజయ్య,మల్యాల నర్సింహ మూర్తి, గారే బిక్షపతి,గుగులోత్ శ్రీనివాస్, జలగం యాకయ్య, ఎస్.కె రఫిక్, పిరని ప్రవీణ్, భూక్య పరమేష్, గుగులోత్ యాకుబ్,తదితరులు పాల్గొన్నారు.

# వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయం పై ఏసీబీ దాడులు



**వైరా/నవంబర్14(జర్నలి%ర్% వార్త):** వైరా లోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏసీబీ దాడులు నిర్వహించారు, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధికారులు చేపడుతున్న పనులు పై ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు అందడంతో ఈ దాడులు చేశారు ఏసీబీ డి జి ఆదేశాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డిఎస్పి రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది ఈ దాడులు నిర్వహించారు. ముందుగా సబ రిజిస్టర్ కార్యాలయం కు అనుసంధాంగా పనిచేస్తున్న డాక్యుమెంటు పై దాడులు చేసి ఆయా డాక్యుమెంట్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్యుమెంటు రెప్టర్ల సెల్ ఫోన్లు, సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారులు సిబ్బంది ఫోన్లు ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఓ సీనియర్ డాక్యుమెంటు రెటర్ వద్ద సుమారు రూ, 2, 90 లక్షల రూపాయలు నగదును ఏసీబీ అధికారులు లభించినట్లు తెలిసింది.ఓ డాక్యుమెంటు రెటర్ తనకు అప్పు ఇచ్చిన వ్యక్తికి తిరిగి ఆ నగదును ఇచ్చేందుకు తీసుకున్నట్లు తెలిసింది ఆ నగదుకు సంబంధించిన అన్ని ఆధారాలను అధికారులకు సదురు డాక్యుమెంటు రెటర్ చూపించినట్లు సమాచారం ఈ సందర్భంగా ఏసీబీ ఏసీ పి రమేష్ మాట్లాడుతూ వైరా సబ రిజిస్టర్ కార్యాలయంపై పాలు ఫిర్యాదులు అందడంతో ఆఫీస్ మీద ఈ దాడులు చేశామని తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ గెలుపు పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు.



**బయ్యారం/నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు ఎక్కడ జరిగినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులదే గెలుపు అని సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు.రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలవడం పట్ల మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలన కొనసాగించి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారన్నారు. రైతులకు రుణమాఫీ,నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత విద్యుత్తు, 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.సంక్షేమ పథకాల అమలను చూసి రేవంత్ రెడ్డి పరిపాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయం అన్నారు.ఉప ఎన్నికల్లో తనదైన శైలిలో ప్రచారం నిర్వహించి భారీ మెజారిటీ రావడానికి కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్యకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,రసమల్ల నాగేశ్వరావు,వెంకటపతి,చెరుకుపల్లి నర్సయ్య,మంగీలాల్,వీరబోయిన సంపత్,తిరుమల సుధాకర్ రెడ్డి,పోతుగంటి సుమన్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# బాలల దినోత్సవంలో విద్యార్థులే గురువులై పాఠాలు బోధన.



**బయ్యారం/అక్టోబర్ 14(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు గురువుల బాధ్యత నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటివిద్యార్థులకు తమదైన శైలిలో పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు.ఉపాధ్యాయులుగా తమ స్వీయ అనుభవాలను పంచుకున్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు వివిధ హోదాలలో డిఈఓ గా అన్వర్,ఎంఈఓ రోహిత్,హెచ్.ఎంగా లోకేష్ లు అత్యుత్తమ ప్రదర్శన చేశారు.జి.రాకేష్,ఆర్.అజయ్,ఎస్.దర్శన్ లు తెలుగు,హిందీ,ఇంగ్లీష్,గణితం,ఫిజికల్ సైన్స్,బయోసైన్స్,సోషల్,పిఈటి,ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. పి.లక్ష్మణ్, టి.సందీప్,బి.సంతోష్ సిహెచ్.వెంకట కుమార్, ఎ.సాయికుమార్,ఎం.పవన్, పి.దావీద్,జె.హరిచరణ్ లకు బహుమతులు అందజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.దేవేంద్రాచారి మాట్లాడుతూ పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ,వ్యక్తిత్వ వికాసంలో మార్పు వస్తుందని చెప్పారు.దేశానికి వెన్నెముక రైతు అయితే సమాజానికి వెన్నెముక ఉపాధ్యాయుడు అని అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో ప్రత్యక్ష అనుభవాన్ని పొందడానికి స్వయం పరిపాలన దినోత్సవం జరుపుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# భీమదేవరపల్లిలో కాంగ్రెస్ పార్టీ గెలుపు సంబరాలు



**భీమదేవరపల్లి/నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త):**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్, కొత్తపల్లి, వంగర, కొత్తకొండ తదితర గ్రామాల్లో బాణాసంచా కాల్చి గెలుపు సంతోషాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు చిట్టెంపల్లి ఐలయ్య, బొజ్జపురి అశోక్ ముఖర్జీ, కేతిరి లక్ష్మారెడ్డి, ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు బొక్కల స్రవంతి, మహిళ కాంగ్రెస్ నాయకురాలు చిదురాల స్వరూప, ఆదరి రవి, పిడిశెట్టి కనకయ్య, శంకర్, యువజన కాంగ్రెస్ నేతలు గజ్జెల సురేష్, గుడికందుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ జెడ్పీ బాలుర పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందడిగా




**హనుమకొండ బ్యూరో /ధర్మసాగర్ నవంబర్ 14 (జర్నలిస్ట్ వార్త):** లయన్స్ క్లబ్ ఆఫ్ మడికొండ సౌజన్యంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఆహ్లాదకరంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ప్రతిభా ప్రదర్శనల పోటీలను నిర్వహించారు.పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మడికొండ అధ్యక్షులు లక్ష్మీ మనోహర స్వామి మాట్లాడుతూ సమాజానికి పాఠశాల ప్రతిబింబమని పాఠశాలకు సమాజంలో జరిగే ప్రతి కృత్యం అనుసంధానం అవుతుందని తెలిపారు. ఈ పాఠశాల పూర్వ విద్యార్థులం కావడంతో విద్యార్థులకు బహుమతులు అందజేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. వ్యాసరచనలో హరి నిమిత్త, అంజద్ విజేతలుగా నిలువగా వకృతంలో కార్తీక్, మనోజ్, మధుప్రియ ప్రతిభ చాటారు. గణితం క్విజ్‌లో రిత్విక బృందం, సైన్స్ క్విజ్‌లో బాల మనీ బృందం ముందంజ వేశారు.పాఠశాల అభివృద్ధి కోసం లయన్స్ క్లబ్ సభ్యుడు డాక్టర్ స్వామి 2000 రూపాయలు విరాళంగా ప్రకటించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, సురేష్, పద్మజ, రాజమ్మ, కిరణ్మయి, రామకృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా తాజా మాజీ సర్పంచ్ సురేష్ జన్మదిన వేడుకలు



**స్టేషన్ ఘన్ పూర్/నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త):** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సోదరుడు స్టేషన్ఘన్పూర్ మేజర్ గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ తాటి కొండ సురేష్ కుమార్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ సురేష్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు గణేష్,ప్రసాద్,అశోక్, సారయ్య, అశోక్, శ్రీనివాస్ మల్లేష్,హీరసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# డా. అందెశ్రీకి ధర్మసాగర్‌లో నివాళుల జల్లు



**హనుమకొండ, బ్యూరో /ధర్మసాగర్, నవంబర్ 14 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ప్రజాకవి, స్వరాష్ట్ర గీత రచయిత డా. అందెశ్రీ జ్ఞాపకాలతో ధర్మసాగర్ మండల కేంద్రం మంగళవారం నిండిపోయింది. అమరవీరుల స్థూపం వద్ద స్థానికులు ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామ ప్రజలు, యువత, సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కోవత్తులు వెలిగిస్తూ ఆయన తెలంగాణ ఆత్మను పలికించిన పాటలను స్మరించుకున్నారు. ప్రజాకవికి గ్రామస్తులు తెలిపిన గౌరవం అక్కడి వాతావరణాన్ని మరింత భావోద్వేగభరితంగా మార్చింది.ఈ కార్యక్రమంలో కొలిపాక రవీందర్, రచయిత విముక్తి, మానుక సదానందం, ఏనుట్ల శివ, వేంగళ యాదగిరి, యాట శ్రీనివాస్, మేడబోయిన పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ.



**బయ్యారం/అక్టోబర్ 14(జర్నలిస్ట్ వార్త):** భారత విప్లవద్యమ నిర్మాత ప్రతిఘటన పోరాట రూపకర్త కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సందర్భంగా హైదరాబాదులో నవంబర్19న జరుగు సభను జయప్రదం చేయాలని కోరుతూ వెంకట్రాంపురంలో కామ్రేడ్ దొరన్న స్మారక భవన్,బాలాజీపేట గ్రామంలో నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర మురళి,బెల్లం సమ్మక్క, నందగిరి సత్యం,మాలోతు రాంజీ, అజ్మీరా భీముడు,బండి నరేష్, ఉప్పరపల్లి మల్లేశం,కసినాబోయిన లింగయ్య,తోకల వెంకన్న,గుడి బోయిన రమేష్,కొత్త రాందాస్,ఎర్రమల్ల పెద్ద వెంకన్న,కుష్ని వెంకన్న, దేశపోయిన వెంకటనారాయణ, ఈడబోయిన వీరభద్రం,సూరబోయన లక్ష్మీనారాయణ,బొడ్డు శీను, పసునూటి మురళి తదితరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం



**తల్లాడ/నవంబర్14(జర్నలిస్ట్ వార్త):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పినపాకలో బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. తమ మనవడు బారసాల సందర్భంగా మన పాఠశాల ఉద్యోగి అమర్లపుడి వెంకటేశ్వర్లు వియ్యంకులైన శ్రీ పుల్లెలుగుల శ్రీనివాస రావు ప్రేమలత దంపతులుబీ వారి కుమారుడు పుల్లెలుగుల చైతన్య చక్రవర్తి , శ్రావణి దంపతులతో కలిసి మన పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన శ్రీనివాస రావు , ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ అట్టర్ ఫ్లాప్ షో..!

## రీజన్స్ ఏమిటి..? బాధ్యులు ఎవరు..?

## బీఆర్ఎస్‌తో కలిస్తే తప్ప కాంగ్రెస్‌తో పోరాడలేరా...?

**తెలంగాణ/నవంబర్14(జర్నలిస్ట్ వార్త):** లోకసభ ఎన్నికల్లో మంచి ఓట్లు సాధించిన బీజేపీ%ా% లోకసభ స్థానాన్ని కైవసం చేసుకున్న పార్టీ%ా% అర్బన్ ఓటర్లలో ఆదరణ ఉన్న పార్టీ%ా% సొంతంగా రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని కలలు గంటున్న పార్టీ.,. జీహెచ్ఎంసీ మేయర్ పోస్టు ఈసారి కొట్టేస్తానంటున్న పార్టీ..మరెందుకు ఈ జుబ్లీ హిల్స్ ఉప- ఎన్నికలో బొక్కబోర్లా పడింది%ా%? ఇంత ఘోరమైన పరాజయ బాధ్యతను ఎవరు తీసుకుంటారు..? అసలు ఈ దుస్థితికి కారణాలేమిటి..?ఖచ్చితంగా ఇది చర్చనీయాంశం%ా%గత ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లు, అంత పోటీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ 8 ఎమ్మెల్యే సీట్లు%ా% రాబోయే కాలంలో ఏకంగా అధికారంలోకి రావాలని అడుగులు వేస్తున్న పార్టీ ఇది..ప్రత్యేకించి హైదరాబాద్ అర్బన్ ఓటర్లలో మంచి ఆదరణ ఉన్న పార్టీ%ా% మరేమైంది..? అసలు పోటీలో ఉన్నట్టే కనిపించలేదు%ా% ఏదో ఉన్నామంటే ఉన్నాం అన్నట్టుగా%ా% ఏదో రిప్రజెంటేషన్ తప్పదు అన్నట్టుగా%ా%ఇది కిషన్ రెడ్డి సొంత ఎంపీ సీటులోని అసెంబ్లీ సెగ్మెంట్ కాబట్టి, మిగతా బీజేపీ నేతలు నిజానికి పెద్దగా పట్టించుకోలేదు%ా%అసలు తను పట్టించుకుంటే కదా..పార్టీ కూడా ఎవరినీ ఇన్వాల్వ్ చేయలేదు,




**ఓ స్ట్రాటజీ ప్రకారం..! ఏమిటది..?**

బీఆర్ఎస్‌తో కలిస్తే తప్ప కాంగ్రెస్‌తో పోరాడలేం అనే ఓ వాతావరణాన్ని క్రియేట్ చేయడం%ా% జుబ్లీ హిల్స్ ఫలితాన్ని కూడా ఓ ఆధారంగా చూపించడం..!! ఇదేనా మర్మం..?.నిజంగా ఇక్కడ బీజేపీ గెలవాలని గనుక అనుకుని ఉంటే%ా% గోపీనాథ్ మరణం వెంటనే కేడర్ తిష్ట వేయాలి..ప్లానింగ్ జరగాలి%ా% బూతుల వారీగా పోల్ యాక్షన్ ప్లాన్ స్టార్ట్ అయిపోవాలి%ా% అలా ఏమీ జరగలేదు.

**అది విలీనమా.,? పొత్తా..? అవగాహనా..?**

కవితే చెబుతోంది కదా, బీజేపీలో విలీనం చేయడానికి ప్రయత్నాలు జరిగాయని..! విలీనం అయితే వోకే%ా% కానీ పొత్తు, అవగాహన,సీట్ల షేరింగు ఏది జరిగినా%ా% బీఆర్ఎస్ గనుక మళ్లీ ప్రాణం పోసుకుంటే%ా% ఇక బీజేపీ వచ్చే రెండు దశాబ్దాలపాటు బీఆర్ఎస్‌కు తోకగా మిగిలిపోవాల్సిందే

**ఏపీలో టీడీపీకి బీజేపీలాగా..!**

జుబ్లీ హిల్స్‌లో బీఆర్ఎస్ గెలిచి,బీజేపీ అడ్డగోలుగా ఓడిపోతే జరిగే నష్టం బండి సంజయ్‌కు తెలుసు.ఏదయితే అది కానియ్ అనుకుని తనే నడుంకు తువ్వాలు చుట్టి, బరిలోకి దిగాడు.రెండుమూడు రోజులు మతవాదాన్నిఎత్తుకున్నాడు ఎందుకు..?..కాంగ్రెసే ముస్లిం, ముస్లిమే కాంగ్రెస్ అనే వాదనను కాంగ్రెస్ ఎత్తుకుంది కాబట్టి అజరుద్దీన్ అస్త్రం ప్రయోగించింది ఆ ఓట్లకే కాబట్టి%ా% హిందూ ఓట్ల సంఘటన ప్రయత్నం బండి సంజయ్ రూపంలో జరిగింది కాస్త%ా%హల్‌చల్ క్రియేట్ చేశాడు%ా% ఈ మాత్రం ఓట్లు వచ్చాయంటే ఆ ప్రచారం పుణ్యమే..ఒకరకంగా బీఆర్ఎస్ గెలుపుకు అడ్డంగా గండికొట్టాడు..బీజేపీ ఓట్లు బీఆర్ఎస్‌కు టర్న్ అయిపోకుండా అరచేతిని అడ్డుపెట్టాడు%ా% బండి సంజయ్ ప్రచారం చేసిన ప్రతిచోటా బీఆర్ఎస్ భంగపడి,కాంగ్రెస్ లీడ్ బాగా పెరగింది. బండి సునామీలాగా విరుచుకుపడి..కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ అంటే బీఆర్ఎస్ గనుక మళ్లీ ప్రాణం పోసుకుంటే ఫస్ట్ దెబ్బతినేది బీజేపీయే నిజానికి బీఆర్ఎస్ దెబ్బతింటుంటే ఆ గ్యాప్స్‌లోకి జొరబడి బీజేపీ బలం పెంచుకోవాలి.కానీ పూర్తిగా ఉల్టా జరుగుతోంది%ా%ఎవరు అంగీకరించినా,అంగీకరించకపోయినా ఇప్పుడు చంద్రబాబు బలవంతుడు బీజేపీ పెద్దలైనా సరే తన ఆలోచనల్ని అలా నిర్మొహమాటంగా తుంగలో తొక్కేయలేరు,అది తమ పార్టీ వ్యవహారమైనా సరే.ఎందుకంటే మెల్లిమెల్లిగా ఏపీ టీడీపీ కూటమినే తెలంగాణలోనూ బలోపేతం చేయాలనేది తన ప్లాన్%ా% రేప్పొద్దున కాంగ్రెస్‌లో పరిణామాలు ఎలా ఉంటాయో తెలియదు కదా%ా% సో, తమ కూటమి తెలంగాణ ఎంట్రీకి అడ్డ కేసీయార్%ా% సో, విలీనం అయితే వోకే గానీ, బీజేపీతో బీఆర్ఎస్ ఎన్నికల అవగాహనను చంద్రబాబు సాధ్యం కానివ్వడు అనేది ఓ ప్రాథమిక అంచనా ఎందుకంటే, తను బీజేపీతో కలిసి వెళ్లాలని ప్లాన్ కాబట్టి తెలంగాణ బీజేపీలో ఇంటర్నల్ ఇష్యూస్ కూడా ఉన్నాయ దీనికి ఆజ్యం పోసినట్టుగా బీఆర్ఎస్ అనుకూలవాదం చిచ్చు రేగుతోంది.నిజానికి బీజేపీ కర్తవ్యం అర్బన్ పాజిటివ్ ఓటు వాడుకుని హైదరాబాదులో బలపడాలి సొంతంగా, జీహెచ్ఎంసీ మేయర్ పోస్టు కొట్టాలి, తరువాత ఉత్తర తెలంగాణలో బలం సుస్థిరం చేసుకుని,దక్షిణ తెలంగాణ మీద కాన్సంట్రేట్ చేయాలి.ఈ దిశగా బీజేపీ హైకమాండ్‌కు అసలు ఓ దిశ,ఓ వ్యూహరచన ఉన్నాయా..? డౌటే..! అసలు తెలంగాణ ఫీల్డ్ సిట్యుయేషనే దానికి చాలా ఏళ్లుగా అర్థం కావడం లేదు..!! నిన్నటి నుంచీ బీజేపీ అధ్యక్షుడి మాటలు కూడా గందరగోళంగా ఉన్నాయి%ా%!! ఈ జుబ్లీ హిల్స్ ఓటమి బీఆర్ఎస్ ఆత్మమథనం కోసం కాదు, ఫస్ట్ బీజేపీ అంతర్మథనం కోసమే..

# ధర్మసాగర్‌లో ఏఐఎస్ఎఫ్ విస్తృత సమావేశం

**ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి %-% జూనియర్ కళాశాల భూమి కబ్జాపై వెంటనే చర్యలు తీసుకోలి**

**హనుమకొండ బ్యూరో /ధర్మసాగర్ నవంబర్ 14 (జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ మండల స్థాయి విస్తృత సమావేశం శుక్రవారం జరిగింది. మండల కార్యదర్శి సిపతి వినయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా అభివృద్ధిపై ప్రభుత్వం సరైన దృష్టి పెట్టడం లేదని, కార్పొరేట్ విద్యాసంస్థలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఐదు నర ఎకరాలు భూమి ఉండగా అందులో ఒక నర ఎకరం భూమి కబ్జాకు గురైందని, దీనిపై అధికారులు వెంటనే స్పందించి కబ్జా భూమిని రికవరీ చేసి సంపూర్ణ కంచె నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా వెల్కుర్తి గ్రామంలో ప్రారంభించాల్సిన సైనిక్ పాఠశాలని గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా హైదరాబాద్ కంటోన్మెంట్‌కు తరలించడం తీవ్ర ఆక్షేపణీయమని సమావేశం పేర్కొంది. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టి సారించి సైనిక్ పాఠశాలని తిరిగి వెల్కుర్తి గ్రామానికే తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. మండల కేంద్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు జిల్లా కేంద్రానికి వెళ్లి చదువుకోవడం కష్టంగా మారిందని, అందువల్ల ధర్మసాగర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అత్యవసరమైందని సమావేశం అభిప్రాయపడింది. ప్రభుత్వం వెంటనే దీన్ని





ఏర్పాటు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. గత కార్యక్రమాలపై సమీక్ష జరిపి, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణలో భాగంగా పలు తీర్మానాలు ఆమోదించారు. వాటిలో ముఖ్యంగా

**తీర్మానాలు ఇలా ఉన్నాయి**

ధర్మసాగర్ జూనియర్ కళాశాల కబ్జా భూమిని వెంటనే రికవరీ చేసి కంచె నిర్మించాలి

ధర్మసాగర్ మండల కేంద్రానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలి

కంటోన్మెంట్‌కు తరలించిన సైనిక్ పాఠశాలని తిరిగి వెల్కుర్తిలో ఏర్పాటు చేయాలి

కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల భవనాలను కూల్చి కొత్త భవనాలు నిర్మించాలి

పెండింగ్‌లో ఉన్న సంక్షేమ హాస్టల్ బిల్లులను విడుదల చేయాలి

విద్యాహక్కు చట్టం అమలు ఖచ్చితంగా జరగాలి

ఫిట్‌నెస్ లేకుండా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలల వాహనాలను నిలిపివేయాలి

శిష్యవేతనం, తిరిగి చెల్లింపు బకాయిలను పూర్తిగా విడుదల చేయాలి

ముద్దుబిడ్డల నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యను పటిష్టం చేయాలి

కొత్త ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఇవ్వకూడదు

విద్యార్థి సంఘాలకు ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి

సమావేశంలో మండల అధ్యక్షుడు బొడ్డు హేమంత్, ఉపాధ్యక్షులు సాహిల్, రితీష్, సహాయ కార్యదర్శి సాయి ఈశ్వర్, సాత్విక్, నాయకులు విశాల్, తరుణ్, రిత్విక్, విగ్నేష్, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు.

**- ఘనంగా బాలల దినోత్సవం ఆటపాటలతో సందడి**



**వర్ధన్నపేట/నవంబర్14(జర్నలిస్ట్ వార్త):**నేటి బాలలే రేపటి పౌరులని చిన్నారులు ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వర్ధన్నపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగబిల్లి రవీందర్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాలలో మొదటగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణలో అల్లరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు జవహర్లాల్ నెహ్రూ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. రేపటి తరాన్ని అన్నివిధాలా శక్తివంతంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దడం కోసం వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. బాలలకు చదువు చెప్పిస్తే అది వారి పరిపూర్ణ వికాసానికి దోహదం చేస్తుందని అన్నారు. కల్మషం లేని మనసులు చిన్నారులకే సొంతమన్నారు. మంచి ఆలోచనలు పెంపొందేలా బాలల చుట్టూ ఆరోగ్యకర వాతావరణం ఉండాలని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచి వారికి మనో వికాసం కలిగేలా స్వేచ్ఛాయుతమైన, ఆహ్లాదకరమైన పరిస్థితులు తీసుకురావాలని అన్నారు. నైతిక విలువలతో కూడిన విద్యను అందించడం తప్పనిసరి అని చెప్పుకొచ్చారు. మన దేశ సంస్కృతి సంప్రదాయాల విలువలు తెలియచెప్పాలని అప్పుడే భవిష్యత్ పౌరులు సామాజిక బాధ్యత కలిగినవారై, దేశ భక్తి పూరితంగా మనో నిబ్బరంగా ఉంటారన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బ్యుల బెట్రిస్, రాజకుమారి, ఎం అనిత, మహమ్మద్ రహీం, తాళ్లపల్లి శ్రీనివాస్, గాయాల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ ఎన్నికల లో ఎన్డీయే ఘనవిజయం

## - బిజెపి నాయకులు సంబరాలు



**తల్లాడ/నవంబర్14(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో శుక్రవారం తల్లాడ రింగ్ సెంటర్ దగ్గర బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించిన సందర్భంగా బిజెపి నాయకుల ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయి పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఆపతి రామారావు మాట్లాడుతూ బీహార్ ఎన్నికల్లో ప్రజల అద్భుత తీర్పు "మూడ్ ఆఫ్ ది నేషన్" కు ప్రతిబింబం.దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్థ నాయకత్వం, ఎన్డీయే పట్ల నిరంతరం పెరుగుతున్న ప్రజాదరణకు బీహార్ తీర్పు అద్దం పడుతుందని.
అభివృద్ధి, సంక్షేమంతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రధాని మోదీ కే తమ మద్దతు అని బీహార్ ప్రజలు మరోసారి స్పష్టం చేశారు. అని తెలియజేశారు అదేవిధంగా తెలంగాణలో కూడా రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ప్రజల మద్దతుతో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాయల రమేష్ మండల నాయకులు సంగీతం సాయిచంద్ తమ్మిసెట్టి కృష్ణ చల్లా నరసింహారావు కాటికి నరసింహారావు వడవల్లి నాగేశ్వరరావు పులి వెంకటేశ్వరరావు బిజెపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన వదూవరులకు బిఆర్ఎస్ నాయకుల ఆశీర్వాదం



**రాయపర్తి/నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని మైలారం గ్రామానికి చెందిన పరుపాటి సంతోష్ రెడ్డి – మౌనిక వివాహ వేడుకలో శుక్రవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతాకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి సంధి దేవేందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, కోలా సంపత్, ఎండీ యూసఫ్, అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, చందు రాము, చిలువేరు సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ గుడి అభివృద్ధి పనులను పరిశీలించిన శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి/నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త):**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ముత్యాలమ్మ గుడి అభివృద్ధి పనులను శుక్రవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. అనంతరం మండలంలోని గణేష్ కుంట తండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మునావత్ లక్ పతి తండ్రి మునావత్ భావ్ సింగ్,ఊకల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మంద ఉప్పలయ్య అనారోగ్యలతో మరణించగా శుక్రవారం వారి పార్థివ దేహలకు నివాళులు అర్పించి బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,లేతకుల రంగా రెడ్డి, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసఫ్,మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఎండీ అక్బర్, చిన్నాల ఉప్పలయ్య, పోగులకొండ వేణు, చందు మల్లేష్, గుడ్ల గురునాథం, ఎనగందుల యాదగిరి, బల్లెం యాదగిరి, చందు లక్ష్మన్, కుంట రాంబాబు, నారగోని సామ్ ప్రసాద్, కసరబోయిన సంబరాజు,భోజ్య నాయక్, మైస వెంకటేశం, ఎండీ యకూబ్, గారే విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోల్లలో వేగం పెంచాలి

**-జిల్లా కలెక్టర్ సత్య శారద**



**రాయపర్తి/నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త)**

ధాన్యం కొనుగోల్లలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారదా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరను పొందాలని సూచించారు. ధాన్యం కొనుగోల్లలో వేగం పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డి ఓ రామ్ రెడ్డి,జిల్లా సివిల్ సప్లై అధికారి సంధ్యారాణి,తహసిల్దార్ శ్రీనివాస్,మండల వ్యసాయాధికారి వీరభద్ర%శీ%, ఏపిఎం రవీందర్,తదితరులు పాల్గొన్నారు

# 72 వ అఖిల భారత సాకార ఉత్సవాలు, జండా ఆవిష్కరించిన చైర్మన్




**ఖమ్మంబ్యూరో/నవంబర్14 (జర్నలిస్ట్ వార్త):**

ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం నందు 72 వ అఖిల భారత సహకార వారోత్సవాలు, బ్యాంకు చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఉద్యోగులు అందరూ సహకార బలోపేతం కు, బ్యాంకు అభివృద్ధి కి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం నందు కాకతీయ సహకార శిక్షణ కేంద్రం. వరంగల్ వైస్ ప్రిన్సిపాల్ . రాజయ్య , ఖమ్మం జిల్లా కేంద్ర సహకార అధికారి శ్రీ గంగాధర్ ,బ్యాంకు సీఈఓ శ్రీ వెంకట ఆదిత్య , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహకార అధికారి శ్రీ. శ్రీనివాసరావు , మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయి అడ్వెంచర్ క్యాంపుకు ఎంపికైనా నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**-ఎన్ఎస్ఎస్ విద్యార్థిప్రొఫెసర్ మల్లం నవీన్**



**నర్సంపేట/నవంబర్14 (జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో బీకాం చదువుతున్న ఎన్ఎస్ఎస్ విభాగానికి చెందిన విద్యార్థి జన్ను శ్రీతేజ అరుణ చల్ ప్రదేశ్ లోనీ ధర్మశాల లో జరగబోయే జాతీయ స్థాయి అడ్వెంచర్ క్యాంపుకు ఎంపికైనందుకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మరియు జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.రాంబాబు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి. సంధ్య విద్యార్థిని అభినందించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ కళాశాల పేరును ఉన్నత స్థానంలో ఉంచాలని మిగిలిన వాలంటరీలకు ఆదర్శంగా ఉండి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ తరఫున కేవలం ఐదుగురు ఎన్నికయ్యారని అందులో నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి ఉండడం గర్వకారణమని మిగిలిన విద్యార్థులు కూడా ఇలాంటి విజయాల పట్ల స్ఫూర్తి పొందాలని వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకొని ముందుకు సాగాలని సూచించారు. అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ,వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎమ్. సోమయ్య, స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకె రహిముద్దీన్, ఎన్ సి సి కేర్ టేకర్ డాక్టర్ రాజీరు పాల్గొనారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం పట్ల అన్నారుగూడెంలో సంబరాలు..

**కాంగ్రెస్ నాయకులు పొన్నం కృష్ణయ్య..**



**తల్లాడ/నవంబర్14 (జర్నలిస్ట్ వార్త):**

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య ఆధ్వర్యంలో యువకులు టపాసులు పేల్చి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం పొన్నం కృష్ణయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, వీటన్నిటిని అందుకుంటున్న ప్రజలందరూ అధికార పార్టీకి ఓట్లు వేసి గెలిపించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధికి నిదర్శనంగా ఈ విజయం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ ప్రచారం నిర్వహించి నియోజకవర్గం లోని డివిజన్ లో కాంగ్రెస్ ఓటు పెంచే విధంగా కృషి చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మా హరి, యువకులు పాల్గొన్నారు.

# దేవాలయానికి పట్టా భూమి విరాళం



**తల్లాడ/నవంబర్14(జర్నలిస్ట్ వార్త):** తల్లాడమండలం బిల్లుపాడు గ్రామంలో దీవెల వెంకట్రామయ్యకుమారులు దీవెల నరసింహారావు, దీవె ల సత్యం మేనల్లుడు రాయల నరసింహారావు కుమారుడు రాయల వెంకటేశ్వరరావు బిల్లుపాడు సీతారామచంద్రస్వామి దేవాలయానికి భక్తితో భూరి విరాళంగా ధూప దీప నైవేద్యాలతో పాటు అయ్యగారి పోషణ నిమిత్తం గ్రామానికి చెందిన బిల్లుపాడు రెవెన్యూ రికార్డు ప్రకారముగా సుమారు ఒక ఎకరం నర పట్టా భూమిని రాములు వారి గుడికి విరాళంగా అందజేశారు. స్థానిక తల్లాడ మండల తాసిల్దారు కరుణాకర్ రెడ్డి సమక్షంలో భూమిని దేవాదాయ శాఖ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించినారు దీనికి గ్రామ పెద్దల దీవె ల సీతారామయ్య, దమ్మాలపాటి బాబు,సహకారం ఉన్నది దాతలను బిల్లుపాడు గ్రామానికి చెందిన నర పోగు ప్రసాద్ ఖమ్మం జిల్లాజర్నలిస్టు వార్త జిల్లా బ్యూరో,పలువురు ఈ సందర్భంగా అభినందించినారు.

# ఉద్యాన పంటలు ఉత్తమం...

# యాసంగి లో సాగుకు రైతుల ఆసక్తి...





**ఖమ్మంబ్యూరో/సత్తుపల్లి/నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త):**
యాసంగి సీజన్‌లో ఉద్యాన పంటలు సాగు చేసేందుకు రైతులు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. సాధారణ పంటలైన వరి, పత్తి, మొక్కజొన్న పంటల కంటే ఎక్కువ ఆదాయం రావడం, సులభంగా పంటలు అమ్ముకునేలా మార్కెట్లు ఉండటమే ఇందుకు కారణం. ఈ ఏడాది వరి, పత్తి, మొక్కజొన్న వేసి రైతుల పెద్ద మొత్తంలో నష్టపోయిన అప్పుల పాలైయ్యారు. కూరగాయలు, పండ్ల తోటలు వేసిన రైతులు తక్కువగా నష్టపోయారు. దీంతో చాలా మంది రైతులు ఉద్యవ పంటలు వేసేందుకు సంబంధిత శాఖ అదికారులను ఆశ్రయిస్తూ తమ భూమిలో ఏ విధంగా పంటలు సాగుచేయాలో సలహాలు, సూచనలు తీసుకుంటున్నారు. ఏ పంటకు ఎంత సబ్సిడీ వస్తుంది, అమ్మకాలు చేయాలంటే సమీప మార్కెట్ల వివరాలను తెలుసుకుంటున్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాలైన రంగారెడ్డి, వికారాబాద్, నల్లగొండ, భువనగిరి, సంగారెడ్డి, నాగర్?కర్నూల్, మహబూబ్?నగర్‌లో కూరగాయలు పండించేందుకు రైతులు ముందుకు వస్తున్నారు.

**ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు**
ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ప్రోత్సహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఉద్యాన పంటలకు కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం సబ్సిడీ ఇస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం, సన్న, చిన్న కారు, బీసీ రైతులకు 90 శాతం, ఇతరులకు 80 శాతం రాయితీ పంపిణీ చేస్తున్నాయి. పంటల సాగులో పాత పద్ధతులు వీడి వాణిజ్య పంటలైన పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాల పంటలకు సాగు చేసేలా రాష్ట్ర ఉద్యాన శాఖ అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యాన పంట విస్తీర్ణం 12.96 లక్షల ఎకరాలు కాగా 42.58 లక్షల మెట్రిక్?టన్నుల మామిడి, తీపి నారింజ, నిమ్మ, జామ, దానిమ్మ, టమాటా, వంకాయ, ఆయిల్?పామ్?, జీడిపప్పు, మిరపకాయల పంట ఉత్పత్తి అవుతుంది. హైదరాబాద్ నగరానికి కూరగాయలు,”పండ్లు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోకుండా ఇక్కడే పండించాలనే ప్లాన్?తో ఉద్యాన శాఖ ఊరురా అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమైంది.

**సబ్సిడీ ఇలా..**
డ్రాగన్ ఫ్రూట్ రూ. 85 వేలు, ముదురు మామిడి తోటల పునరుద్ధరణ రూ.8,500, టిష్యు కల్చర్ కింద అరటి సాగుకు రూ.16,500, ఆవకాడో రూ.12 వేలు, బొప్పాయి 7,300, మామిడి, నిమ్మ, జామ పంటల సాగుకు రూ.19,200 అందిస్తోంది. మిర్చి, టమాటా, వంకాయ, క్యాబేజీ, కాలిఫ్లవర్ కు రూ.10 వేలు, తాడు సాయంతో కూరగాయల సాగుకు, షేడ్?నెట్ విధానంలో పువ్వులు, కూరగాయల సాగుకు రూ.4వేలు రాయితీ ఉంది. గులాబీ, మల్లె తోటల పెంపకానికి రూ.8 వేలు, దుంప పువ్వులకు రూ. 10 వేలు, మల్చింగ్ విధానంలో పండ్లు, కూరగాయలు, పువ్వుల సాగులకు రూ.8 వేలు, 15 ఏళ్లు శాశ్వత పందిరి సాగు చేసే రైతులకు అర ఎకరానికి రూ.50 వేల సాయం అందుతుంది.
తేనెటీగల పెంపకానికి 700 బాక్స్ లకు ఒకదానికి రూ.25వేలు తేనె తీసే పరికరానికి రూ.8500 రాయితీ లభిస్తుంది. ప్యాకింగ్, గ్రేడింగ్ షెడ్లు నాలుగు యూనిట్లకు రూ.2 లక్షలు సబ్సిడీ పంపిణీ జరుగుతుంది. ప్రీ కూలింగ్ యూనిట్లకు ఒక్కో యూనిట్ కు రూ.1.75 లక్షలు, కాయలను మాగబెట్టే యూనిట్ కు రూ.35 లక్షలు, మూడు చిన్న ట్రాక్టర్లకు రూ.2.45 లక్షలు, 9 పవర్ టిల్లర్లకు రూ.లక్ష , 18 పవర్ వేదర్లకు ఒక్కో దానికి రూ.75వేలు, 29 బ్రష్ కట్టర్లకు ఒక్కో దానికి రూ.25 వేలు, వర్మికంపోస్టు యూనిట్లకు రూ.50 వేల రాయితీ పంపిణీ చేస్తోంది.

# పొలం బాట పట్టిన మంత్రి తుమ్మల

**రఘు నాథపాలెం మండలంలో పొలాలు సందర్శించిన మంత్రి తుమ్మల...**

**పామాయిల్ సాగు చేయాలని రైతులకు సూచన.**



**ఖమ్మం/నవంబర్14(జర్నలిస్ట్ వార్త):**
పత్తి మొక్కజొన్న సాగుకు బదులు పామాయిల్ సాగుతో రైతులకు లాభాలు.పామాయిల్ సాగు ప్రోత్సహించాలని అధికారులకు నేతలకు దిశానిర్దేశం.పత్తి మొక్కజొన్న పంటల సాగుకు ప్రత్యామ్నాయంగా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు వివరించారు.శుక్రవారం నాడు రఘు నాథపాలెం మండలంలో పర్యటించిన మంత్రి తుమ్మల పోలాల వద్ద ఆగి రైతులతో ముచ్చటించారు.మొక్కజొన్న సాగు చేస్తున్న ఓ రైతు పొలం వద్ద ఆగి పామాయిల్ సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు.తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలం లాభాలు ఉంటాయని వివరించారు.మొక్కలు డ్రిప్ ఎరువులు సబ్సిడీ సాయం అందిస్తామని పామాయిల్ సాగు తో రైతులకు మహర్దశ పట్టనుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.గ్రామాల్లో నేతలు ఉద్యాన శాఖ అధికారులు పామాయిల్ సాగు ప్రోత్సహించాలని మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీసులది ముఖ్యపాత్ర.

**-ఎసిపి ప్రశాంత్ రెడ్డి.**




**వేలేరు/నవంబర్14(జర్నలిస్ట్ వార్త):**ప్రజలకు మెరుగైన సేవలు అందిండంతో పాటు సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయడం ద్వారానే నేరాలను నియంత్రించ వచ్చునని కాజీపేట డివిజన్ పోలీస్ ఎసిపి పింగిళి ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం వేలేరు మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్లో కాజీపేట డివిజన్ పోలీస్ పరిధిలోని పోలీస్ శాఖ అధికారుల నేరనియంత్రణ రివ్యూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎసిపి మాట్లాడుతూ పలు పెండింగ్ కేసులను పరిష్కరించడం, దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన సేవలు అందిచడం వంటి అంశాలపై దృష్టి సారిస్తుంది దీనికోసం పోలీసులు గ్రామాలలో విజిబుల్ పోలీసింగ్ వంటి వ్యూహాలను అనుసరిస్తూ కొత్త టెక్నాలజీలు, ముఖ్యంగా సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయడం ద్వారా నేరాలను తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యమైన అంశం ఏమంటే పెండింగ్ కేసుల దర్యాప్తు ప్రతి కేసులోను నాణ్యమైన దర్యాప్తు జరిపి నేరస్తులకు శిక్ష పడేలా చూడడంపై దృష్టి పెట్టాలి. బాధితులకు న్యాయం అందించాలి. సాంకేతిక వినియోగం, సైబర్ నేరాలను అరికట్టడానికి రాష్ట్ర డిజిపి నూతన ఆవిష్కరణలు, వ్యూహ ల్యాబ్లు, సైబర్ మంథన్ సెంటర్లను ప్రారంబించారు, నేరాల నియంత్రణను మెరుగు పరచడానికి నిర్దిష్ట ప్రాంతాలు లేదా నిర్దిష్ట నేరాలకోసం గస్తీని లక్ష్యంగా చేసుకోవడం నేరాలపై దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలని, నేరాల నియంత్రణే లక్ష్యంగా గ్రామాలలో విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి సారిస్తూ గ్రామాలలో పెట్రోలింగ్ చేయాలని తెలిపారు కార్యక్రమంలో వివిధ పోలీస్ స్టేషన్లకు సంబందించిన సిఐ లు.ఎసై లు, కానిస్టేబుల్ లు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి







**ఖమ్మం బ్యూరో /నవంబర్ 14 (జర్నలిస్ట్ వార్త):** రెవెన్యూ సదస్సుల భూ సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్
రెవెన్యూ భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను హెచ్చరించారు. రెవిన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, భూ భారతి దరఖాస్తులు, పెండింగ్ సాదా బైనామా , రెవెన్యూ సదస్సు దరఖాస్తులు యుద్ద ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. గతంలో పలు మార్లు సమావేశాలు నిర్వహించి సూచనలు చేసినప్పటికీ కొన్ని మండలాల్లో ఆశించిన పురోగతి లేదని అన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వరకు సెలవుల్లో కూడా అధికారులు పూర్తి స్థాయిలో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు. ఆన్ లైన్ లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల పరిశీలన వెంటనే ప్రారంభించాలని, డెస్క్ పరిశీలన ద్వారా అనర్హుల దరఖాస్తులను తిరస్కరించి ఆర్డిఓకు ఫార్వార్డ్ చేయాలని అన్నారు. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులకు జి.పి.ఓ., ఆర్.ఐ, సర్వేయర్ ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సాదా బైనామా దరఖాస్తులలో అమ్మకందారుల రికార్డ్ సరిగ్గా లేకపోతే తిరస్కరించాలని, ప్రభుత్వ భూములు, నాలాలు, చెరువు ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో భూముల పట్టా కోసం సాదా బైనామా దరఖాస్తులు వస్తే నేరుగా తిరస్కరించవచ్చుని, వీటిని డెస్క్ పరిశీలన ద్వారా గుర్తించాలని, ఈ ప్రక్రియ ప్రతి మండలంలో ఆదివారం నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి భూ సమస్య దరఖాస్తు సంబంధించి తిరస్కరిస్తే కారణాలు స్పష్టంగా తెలియజేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. మండలాలను ఆకస్మికంగా తనిఖీ చేసే సమయంలో తిరస్కరించిన దరఖాస్తులను ర్యాండంగా చెక్ చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన సాదా బైనామా దరఖాస్తులు, అసైన్మెంట్ దరఖాస్తులు పక్కన పెట్టి మిగిలిన 16 వేల దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి మండల పరిధిలో 2 నుంచి 3 బయోమెట్రిక్ డివైజ్ లు పెట్టుకొని త్వరగా పెండింగ్ దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి చేయాలని అన్నారు. అనంతరం మండలాల వారీగా సాదా బైనామా, రెవెన్యూ సదస్సులు దరఖాస్తుల స్క్రూటినీ సమీక్షిస్తూ పలు సూచనలు చేశారు. ఈ వీడియో సమావేశంలో కల్లూరు నుండి సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, వివిధ మండలాల నుండి తహసీల్దార్లు, కలెక్టరేట్ ఏఓ. కె. శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ ఫలితాలతో కాంగ్రెస్ ఖేల్ ఖతం

**న్యూఢిల్లీ,నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త):**
బీహార్ ఫలితాలు చూశాక...దేశంలో కాంగ్రెస్ పార్టీ పని కంచికే అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఇటీవలే జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీ వరుస పరాజయాలు మూటగట్టుకున్న విషయం తెలిసిందే. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైంది. ఇప్పుడు మరో రాష్ట్రం బీహార్‌లోనూ హస్తం పార్టీకి అదే పరిస్థితి ఎదురైంది. అక్కడ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు పనిచేయలేదు. భారీగా ఓట్ల చోరీ జరిగిందంటూ రాహుల్ ఆరోపిస్తూ వచ్చిన రాహుల్ బిజెపిని దోషిగా నిలబెట్టాలని చూశారు. బిజెపి దొంగోట్లతో గెలిచిందని ఆరోపించారు. నిజంగానే ఇది ఓ రకంగా ఓటర్లను అవామనించిట్లుగానే భావించాలి. ఇది కూడా బీహార్‌లో బలంగా పనిచేసిందని చెప్పుకోవచ్చు. ఇందులో భాగంగానే బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ ఎస్ఐఆర్ను వ్యతిరేకిస్తూ జరిపిన ’ఓట్ అధికార్ యాత్ర’ పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో ఆర్జేడీతో కలిసి పోటీ చేసిన కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదు. కాంగ్రెస్, ఆర్జేడీతో కూడిన ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమికి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారు. అక్కడ ఎన్డీయే కూటమి అంచనాలకు మించి దూసుకెళ్లింది. ఇప్పటికే ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 122 స్థానాలను దాటి 190 స్థానాల్లో ముందంజలో ఉంది.



ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కేవలం 48 స్థానాలకే పరిమితమైంది.ఈ నేపథ్యంలో రాహుల్‌ను లక్ష్యంగా చేసుకొని నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా ట్రోలింగ్‌కు ఎక్కుపెట్టారు. ’రాహుల్ గాంధీ ఎక్కడ..?’ అంటూ ప్రశ్నిస్తున్నారు. ’ఓట్ చోరీ అంటూ తిరిగిన రాహుల్.. ఇప్పుడు ఎక్కడా కనిపించట్లేదు’ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ’రాహుల్ ఎక్కడికి వెళ్లారు.. తేజస్వీని పూర్తిగా ముంచేసి సెలవుపై వెళ్లినట్లున్నారు. బీహార్ సీఎం మళ్లీ నితీశే’ అంటూ రాహుల్‌ని విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్టులు వైరల్ అవుతున్నాయి. తాజా ఫలితాల ప్రకారం బీహార్‌లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అధికార జేడీ(యూ), బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమిని దించి ఈసారి ఎలాగైనా అధికారం చేపడదామని కలలు కన్న కాంగ్రెస్, ఆర్జేడీకి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు పనిచేయలేదు. బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ ను వ్యతిరేకిస్తూ జరిపిన ’ఓట్ అధికార్ యాత్ర’ పెద్దగా ప్రభావం చూపలేదు. బీహారీలు మళ్లీ ఎన్డీయేకే జై కొట్టారు. కూటమి ఆధిక్యంలో మ్యాజిక్ ఫిగర్ 122ను దాటి 191 స్థానాల్లో జోరు ప్రదర్శిస్తోంది. ఈ ఎన్నికల్లో విజయం తమదే అంటూ చెప్పుకుంటున్న ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్.. ఫలితాల్లో హాఫ్ సెంచరీని కూడా చేరుకోలేకపోవడం గమనార్హం. 47 స్థానాల్లో మాత్రమే ముందంజలో కొనసాగుతోంది. 2020 ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ ఏకంగా 114 స్థానాల్లో గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఎన్నికల్లో అందులో సగం స్థానాలను కూడా దక్కించుకోలేక పోవడం గమనార్హం.
ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమి నుంచి సీఎం అభ్యర్థిగా ఉన్న తేజస్వీ యాదవ్ కూడా తాజా ఫలితాల్లో వెనుకంజలో ఉండటం ఆ పార్టీకి గట్టి షాకే అని చెప్పాలి. ఈ ఎన్నికల్లో తేజస్వీ నేతృత్వంలోని ఆర్జేడీ 143 స్థానాల్లో పోటీ చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ 61 స్థానాల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది.

# బీహార్‌లో అడ్రస్ లేని ప్రశాంత్ కిశోర్

## వ్యూహకర్తకే షాకిచ్చిన సొంత రాష్ట్రం

పాట్నా, **నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త):** పీకే అంటే ప్రశాంత్ కిషోర్.. పేరు తెలియని వారు దేశంలో ఉండరేమో. ఎక్కడ ఎన్నికలు వచ్చినా పలు పార్టీలు ప్రశాంత్ కిషోర్ తో టచ్‌లోకి వెళ్లిపోతాయి. ఎన్నో పార్టీలకు ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరించి వారి గెలుపులో కీలక పాత్ర పోషించారు ప్రశాంత్ కిషోర్. సర్వేలు, సూచనలు, తనదైన వ్యూహాలతో పలు పార్టీల విజయాల్లో కీలకంగా వ్యవహరించారు. అయితే, తాజాగా సొంతింట్లోనే ఆయన ఎన్నికల వ్యూహం పనిచేయకపోవడం గమనార్హం. ఎన్నికల వ్యూహకర్త సేవలకు స్వస్తి పలికిన ప్రశాంత్ కిషోర్ ఇటీవలే ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. జన్ సురాజ్ పార్టీ ని స్థాపించారు. తొలిసారి స్వరాష్ట్రం బీహార్ ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. మొత్తం అన్ని స్థానాల్లో తన పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపారు. అధికార, విపక్షాల కంటే ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించారు. వెనుకబడిన తరగతులు, ముస్లిం, షెడ్యూల్ కులాల వారికి ప్రాధాన్యం కల్పించారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం, ఎలాంటి నేర చరిత్రలేని కొత్త ముఖాలనూ పోటీలో నిలబెట్టారు. అయితే, అక్కడ ఆయన పార్టీ పెద్దగా ప్రభావం చూపలేదు సరికదా సింగిల్ డిజిట్ కూడా అనుమానంగానే ఉంది.బీహార్‌లో పీకే ఎన్నికల వ్యూహం ఫెయిల్ అయ్యింది. జన్‌సురాజ్ పార్టీ కనీసం ఖాతా కూడా తెరవకపోవడం గమనార్హం. శుక్రవారం ఉదయం ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కాగానే పోస్టల్ కౌంటింగ్‌లో రెండు స్థానాల్లో ముందంజలో ఉండగా.. ఇప్పుడు అది కూడా లేదు. ప్రస్తుతం ’జీరో’ స్థానంలో జన్ సురాజ్ పార్టీ కొనసాగుతోంది. బీహార్‌లో అధికారమే లక్ష్యంగా తాము బరిలో దిగుతున్నామని ప్రచార సమయంలో పీకే ఊదరగొట్టారు. ఈ ఎన్నికల్లో 243 స్థానాలకుగాను 150 స్థానాలు గెలువాలన్నది తమ టా÷-గ్గ÷ట్ అన్నారు. 150 స్థానాలకు ఒక్క స్థానం తగ్గినా తాము ఓడినట్లుగానే పరిగణిస్తామని ధీమా వ్యక్తంచేశారు. తమ పార్టీ నుంచి గొప్పగొప్ప వ్యక్తులను బరిలో దించినట్లు చెప్పారు. అయితే, చివరికి ఒక్కస్థానాన్ని కూడా కైవం చేసుకోలేదు. ఇక ఈ ఎన్నికల్లో పీకే ఎక్కడ పోటీ కూడా చేయలేదు. పార్టీ ప్రయోజనాల కోసమే తానీ నిర్ణయం తీసుకున్నట్లు పీటీఐ ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. మరోవైపు ఎగ్జిట్‌పోల్స్ కూడా జన్ సురాజ్ పార్టీ ఖాతా తెరిచే అవకాశం లేదని తేల్చిన విషయం తెలిసిందే. కాగా, మొత్తం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీకి రెండు విడతల్లో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 6వ తేదీన తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ నిర్వహించారు.